# అధునాతన ఆరోగ్య సేవలందించేందుకు కృషి

**ఎమ్మెల్సీ జయమంగళ**

**కైకలూరు:** రాష్ట్రంలో అధునాతన ఆరోగ్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కొనియాడారు. శృంగవరప్పాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు వినయ్‌తో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల్లో 7 రకాల వైద్య పరీక్షలను చేస్తున్నారన్నారు. ఇవే పరీక్షలకు ప్రైవేటు ఆస్పత్రులలో రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. ప్రజల బాగోగులను ఇంతగా పట్టించుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌కు మరోసారి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ చెప్పారు. రోగులకు ఉచిత మందుల కిట్లను నాయకులు పంపిణీ చేసి, వైద్యులను సన్మానించారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ ఘంటసాల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఘంటసాల నాగమణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు చెరుకువాడల బలరామరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, తహసీల్దార్ బి.మురళీకృష్ణ, ఎంపీడీవో ఎస్.ఉమామహేశ్వరరావు, గ్రామ పెద్దలు ఘంటసాల జగన్నాథం, రామారావు, కాసులు, వైద్యులు బి.శంకర్, అన్నపూర్ణ, ఇందుశ్రీ, కిరణ్‌కుమార్, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**881 మందికి వైద్య పరీక్షలు**

**గుడివాడ టౌన్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటి పరీక్షలు అనంతరం కళ్లజోళ్లు అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక 7వ వార్డు పరిధి లోని ఎన్టీఆర్ కాలనీ సచివాయం -3 ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.



డాక్టర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్ తనయుడు వినయ్

ఎన్టీఆర్ కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో మొత్తం 881 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో పురుషులు 386, స్త్రీలు 495 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ కంటి సమస్యలు ఉన్నవారు ఎక్కువగా నమోదవుతున్నారని కళ్లజోళ్ళు అవసరమని సిఫారసు చేసిన ప్రతి ఒక్కరికి ఉచిత కళ్లజోళ్లు ఇస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఇన్‌చార్జి డాక్టర్ ఎస్.తేజస్వి, వైద్యులు డాక్టర్ జాన్ డేవిడ్, డాక్టర్ లావణ్య, డాక్టర్ నేహ పాల్గొన్నారు.

**కాజ(మొవ్వ):** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తుంది. నిడుమోలు పీహెచ్‌సీ పరిధిలోని కాజ-2 సచివాలయం పరిధిలోని మండల పరిషత్ పాఠశాలలో జరిగిన శిబిరంలో 350 మంది వైద్యసేవలు అందుకున్నారు. గ్రామ సర్పంచ్ కొడాలి భవాని ప్రారంభించిన ఈ శిబిరంలో పద్దారాయుడుతోట, మందపాలెం, కళాయిగుంట, ఎంఎం పల్లి ప్రాంతాల నుంచి రోగులు తరలివచ్చారు. డాక్టర్ జే ఫణికుమార్, డాక్టర్ ఏ నిహారిక, డాక్టర్ ఏ సాయికిరణ్, డాక్టర్ సీహెచ్ రాజేశ్వరీలు బీపీ, షుగర్, ఈసీజీతో పాటు కళ్లి పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఎల్లమల్లి కుటుంబరావు, ఆర్‌బీకే చైర్మన్ పేకేటి సీతారామి రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు బాబ్జి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఏడీవీఎల్ ప్రసాద్, వీఆర్‌వో నాగమణి పర్యవేక్షించారు. ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశావర్కర్లు సహకరించారు.

**కలిదిండి:** వైద్యం కోసం పేదలు అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదని.. గ్రామాల్లోనే జగనన్న ఆరోగ్య



వెంకటాపురంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



గుడివాడలో వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



కాజలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ నిహారిక

సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసి, తక్షణ వైద్య సహాయం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. వెంకటాపురంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవి కుమార్, సీనియర్ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, సర్పంచులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# డిజిటల్ పేమెంట్లపై అవగాహన కల్పించండి

- ఎంపీపీ గద్దే పుష్పరాణి
- పంచాయతీ కార్యదర్శులకు పేటీఎం మిషన్ల పంపిణీ

**గుడివాడరూరల్:** గ్రామాల్లో ఇంటి పన్నులు డిజిటల్ చెల్లింపులు జరిగేలా చూడాలని, ఈవిషయమై పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం పంచాయతీ కార్యదర్శులకు పేటీఎం మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరికీ పేటీఎం మిషన్లు అందజేశారు. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాల్లో డిజిటల్ పేమెంట్ల హవా నడుస్తుందని, గ్రామాల్లోని ప్రజలకు కూడా అవగాహన కల్పించి వారు డిజిటల్ చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, పాగోలు పూర్ణచంద్రరావు, జనార్ధనరావు, సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






### కారు ఢీకొని వృద్ధుడి మృతి

మైలవరం: కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన మైలవరం మండలం పుల్లూరు సెంటర్ సమీపంలో శనివారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కాస్వారానికి చెందిన ఆర్.నాగేశ్వరరావు(70) పుల్లూరు సమీపం లోని దాసుళ్లపాలెం రోడ్డు వద్ద నడుచుకుంటూ వెళుతుండగా విజయవాడ నుంచి తిరువూరు వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో మృతి చెందాడు. ఎస్ఐహరిప్రసాద్‌కారును స్వాధీనం చేసుకున్నారు.




# 661 మందికి టిడ్కో గృహాల అప్పగింత

గుడివాడ టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆశయం మేరకు ప్రతి పేదవానికి పక్కా గృహం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో నిర్మించిన టిడ్కో గృహాల అప్పగింత కార్య క్రమం వేగవంతంగా జరుగుతోందని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కైకాల కళామందిరంలో 661 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాల తాళాలు, పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 9,812 టిడ్కో గృహాలు పూర్తిగా మౌలిక సదు పాయాలతో నిర్మించారన్నారు. అంతర్గత అవసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం దశల వారీగా గృహాల తాళాలు అప్పగిస్తు న్నామని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 6,200 మంది లబ్ధిదారు లకు ఇళ్లు అప్పచెప్పామన్నారు. పెద్ద సంఖ్యలో గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని, దసరా అనంతరం మరిన్ని గృహప్రవేశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకట లక్ష్మీకుమారి, పోలాసి వాసు, తదితరులు పాల్గొన్నారు.


గృహాల పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

# యువత సన్మార్గంలో నడవాలి

మైలవరం: యువత దైవ భక్తితో సన్మార్గంలో నడవాలని ఆర్‌సీఎం మైలవరం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కే అనిల్ ఫ్రాన్సిస్ హితవు పలికారు. స్థానిక శాంతినగ ర్‌లోని ఆర్‌సీఎం విచారణ దేవాలయంలో యువతా దినోత్సవం శనివారం నిర్వహించారు. ప్రస్తుతం యువత చెడుదోవ పడుతోందని, ఈ దశలో దేవుని యందు విశ్వాసం, దైవ చింతన కలిగి ఉండాలన్నారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ గ్రేస్ జాన్సి, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎన్. బోస్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌సీఎం చర్చిలో యువతాదినోత్సవం


















# అమరవీరుల త్యాగాలు మరువలేం

**ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు**

**కలిదిండి:** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మండలంలోని మూలలంకలో కర్రి మనోజ్ కుమార్ విగ్రహానికి శనివారం ఎమ్మెల్యే డీఎన్నార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పోలీసు సిబ్బందితో కలసి మనోజ్ కుమార్ ఇంటి వద్ద వరకు ర్యాలీగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒడిస్సాలోని బలిమేల సమీపంలో నక్సలైట్లు చేసిన దాడిలో 37 మంది పోలీసులు వీరమరణం పొందగా వారిలో మనోజ్ కుమార్ ఒకరు. కాగా ఈ ఘటన 2008 జూన్ 29నజరగ్గాఅదే సంవత్సరంలో గ్రామంలో విగ్రహం నిర్మించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సీనియర్ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, మూలలంక సర్పంచ్ మహాదేవ్ విజయబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు నమాని అన్నవరం, కైకలూరు టౌన్, రూరల్ సీఐలు ఆకుల రఘు, బి.కృష్ణకుమార్, ఎస్సైలు ప్రియకుమార్, రామకృష్ణ,వెంకట్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు:** ప్రజల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలు మరువలేనివని ఎస్.ఐ వి.ఏసేబు అన్నారు. గుడ్లవల్లేరులో శనివారం పోలీసు అమర వీరులకు నివాళులర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన ఎంఎన్‌కే రహదారిపై బస్టాండ్ సెంటర్ వరకూ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ పోలీసులు ర్యాలీని చేపట్టారు. ర్యాలీలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


మనోజ్ కుమార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, పోలీసులు


ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

**పామర్రు:** పోలీస్ రక్షణ దళ శాఖలో ఉద్యోగం చేయటం అంటే పూర్వజన్మ సుకృతంగా ఆయా శాఖల్లో పని చేసే వారు భావిస్తారని పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వీ సుభాకర్ అన్నారు. పామర్రు మానవత సంస్థ ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. మానవత రీజినల్ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పామర్రు శాఖ అధ్యక్షుడు ఐవీఎస్ మనోహరరావు, చైర్మన్ శీతాల ప్రసాద్, కార్యదర్శి పామర్తి వెంకట నారాయణ, కన్వీనర్ ఎస్.త్రివిక్రమరావు, సభ్యులు చిన్నం ఆదినారాయణ మాట్లాడారు. రిటైర్డు ఎస్పీ ఏసుపాదం, రిటైర్డు ఏఎస్ఐ జీ పోలురాజు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రిటైర్డు రైల్వే అధికారి ఎం.ప్రభాకరరావులను మానవత సభ్యులు ప్రతిభా సేవా పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు.

**కళాపీఠం ఆధ్వర్యంలో..**


పామర్రులో సీఐ, ఎస్ఐ పోలీసు సిబ్బందిని సన్మానిస్తున్న కళాపీఠం సభ్యులు

ప్రజల కోసం ప్రాణాలర్పించిన పోలీసులు చిరస్మరణీయులని ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పామర్రు సీఐ సుభాకర్, ఇన్‌చార్జి ఎస్ఐ సందీప్, ఏఎస్ఐ


పేదలకు ఆహారపు పొట్లాలను పంపిణీ చేస్తున్న సీఐ సుభాకర్, మానవత సభ్యులు

వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ చింతయ్య, పీసీలు గంగాధరరరావు, కిషోర్, వెంకటేశ్వరరావు, జయకృష్ణ తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షులు పాల్మన్ కొల్లాబత్తుల పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరీ నమోస్తుతే..

- 7వ రోజుకు చేరిన శరన్నవరాత్రులు
- వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**గుడివాడరూరల్:** దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు శనివారం ఏడో రోజు వైభవంగా కొనసాగాయి. తటివర్రు రోడ్డులో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేష అలంకరణలు చేసి వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు బేతంశెట్టి వెంకటరవికుమార్, ఈశ్వర్‌కుమార్, చంటి, నాగేశ్వరరావులుపాల్గొన్నారు. చినఎరుకపాడులో అష్టలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు శ్రీఅన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. పరిసర గ్రామాల భక్తులు విశేషంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. దేవస్థానం వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఆలయ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**గుడివాడ టౌన్:** పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి శనివారం భక్తుల దర్శనానికి ఉంచారు. స్థానిక భీమేశ్వరస్వామి దేవస్థానం (పెద్దశివాలయం)లో, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో, శంకర మందిరంలో, గౌరీశంకరస్వామి దేవస్థానంలలో రాజరాజేశ్వరీదేవిగా, నీలామహల్‌రోడ్‌లోని విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో మహాలక్ష్మీదేవిగా, వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ ధనలక్ష్మీదేవిగా, పిన్నమనేని నగర్‌లోని నాగదుర్గాదేవి అమ్మవారి దేవస్థానంలో లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శనానికి ఉంచారు.

**మండవల్లి:** స్థానిక భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శనివారం ధనలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. కూనాబత్తుల రాంబాబు దంపతులు పీటల మీద కూర్చుని పూజలు చేశారు. అర్చకుడు గూడూరు శ్రీనివాసరావు పూజలు జరిపించారు. ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. లోకుమూడి దత్తాశ్రమంలో ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణ సహిత కుంకుమార్చన నిర్వహించారు. చండీ సప్త శతీ పారాయణతో శతచండీయాగము, చండీ హోమ పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక విజయదుర్గ ఆలయం, లింగాల శివాలయంలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.


తటివర్రురోడ్‌లో శ్రీరాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**గుడ్లవల్లేరు:** వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ కాత్యాయినీ దేవిగా శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పండితుల వేద మంత్రోచ్ఛరణ నడుమ అమ్మవారి సన్నిధిలో హోమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా దేవీ శరన్నవరాత్రుల**

ఎలకుర్రు(పామర్రు): మండల పరిధిలోని ఎలకుర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి మందిరంలో దాసరి అశోక్‌కుమార్ స్థానికులతో కలిసి శనివారం పూజలు చేశారు. ఎంపీటీసీ పీ రత్నకుమారి, స్థానికులు పాల్గొన్నారు. పామర్రులోని స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మీదేవిగా అలంకరించి పూజించారు. కన్యకా పరమేశ్వరీ దేవిని ధనలక్ష్మీగా అలంకరించి విశేష పూజలు చేశారు. అంకమ్మతల్లి ఆలయంలో ధనలక్ష్మీగా అలంకరించారు.

**దుర్గమ్మకు విశేష పూజలు**

**కైకలూరు:** దేవీ శరన్నవరాత్రులు కైకలూరు నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కై కలూరులో శ్యామలాంబ అమ్మవారు దుర్గాదేవీ అవతారంలో


అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శ్రీఅన్నపూర్ణాదేవిగా అమ్మవారు

భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వీఎన్‌కే.శేఖర్, చైర్మన్ గుర్రం రాంబాబు ఏర్పాట్లును పర్యవేక్షించారు. కైకలూరు కన్యకాపరమేశ్వరీ అమ్మవారు సంతానలక్ష్మీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సేవా సంఘం చైర్మన్ చెప్పర్ల మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆటపాక పార్వతీసమేత కనకలింగేశ్వరస్వామి దేవస్థానంలో పార్వతీమాత రాజరాజేశ్వరీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కైకలూరు బాబా మందిరంలో శిరిడి సాయిబాబా దశవతార 30వ వార్షిక దసరా మహోత్సవాల్లో శ్రీకృష్ణావతారంలో బాబా పూజలందుకున్నారు. మందిర కమిటీ చైర్మన్ కొనిజేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

**పెద్దింట్లమ్మ దేవస్థానంలో...**

కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో దసరా మహోత్సవాలు ఏడవ రోజుకు చేరాయి. అమ్మవారికి నూతన వస్త్ర, పుష్పాలంకరణలు, పంచామృతాభిషేకాలు, లలిత సహస్రనామ కుంకుమపూజలను అర్చకులు పేటేటి పరమేశ్వరశర్మ నిర్వహించారు. భుజబలపట్నంకు చెందిన బుద్ధరాజు సుబ్రమణ్యారాజు, వాసవి శైలజ దుర్గాంబిక దంపతులు పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి.గోపాలరావు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.


గుడివాడ భీమేశ్వరస్వామి దేవస్థానంలో రాజరాజేశ్వరీదేవిగా అమ్మవారు


మండవల్లి మల్లేశ్వరస్వామి ఆలయంలో ధనలక్ష్మీదేవిగా అమ్మవారు


వేమవరంలో కాత్యాయినీదేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ


పామర్రు దుర్గా దేవిగా కన్యకాపరమేశ్వరీ దేవి


కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో పూజలు చేస్తున్న భక్తులు


ఎలకుర్రులో దుర్గాదేవికి పూజలు చేస్తున్న ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్

# మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

**ఎమ్మెల్యే డీఎన్నార్**

**ముదినేపల్లి రూరల్:** జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లి శివారు అన్నవరం జగనన్న కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించగా శనివారం రాత్రి ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి విద్యుద్దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబం సొంతిల్లు కలిగి ఉండాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి జగనన్న స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశారన్నారు. ఇలాంటి కాలనీల్లో విద్యుత్, తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రెయినేజీ వంటి సౌకర్యాలు రూ.కోట్ల వ్యయంతో కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఇప్పటికే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీటీసీ సభ్యులు జంపాన కోటయ్య, మరీదు నాగయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, విద్యుత్ ఏఈ పేర్ని రవికుమార్, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

# సాగునీటి కాల్వలను పరిశీలించిన ఎస్ఈ

**గుడ్లవల్లేరు :** రైతులకు ప్రభుత్వం ఇచ్చే సాగునీటి లభ్యతపై జిల్లా నీటి పారుదల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ డి.జె.ప్రసాద్‌బాబు ఆరా తీశారు. శనివారం వడ్లమన్నాడులో సాగునీటి కాల్వలను పరిశీలించిన ఆయన వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావును అడిగి సాగునీటి అవసరాలపై ఆరా తీశారు. పర్యటనలో ఇరిగేషన్ డీఈ పి.సూర్య భరత్, ఏఈ రాజ్యలక్ష్మి, రైతులు ఉన్నారు.


ఎస్ఈ ప్రసాద్‌బాబుతో మాట్లాడుతున్న ప్రభాకరరావు

# గ్రామ సభలో సమస్యల వినతి

**మండవల్లి:** సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం పేదలను ఆర్థికంగా ఆదుకుంటుందని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ మెండా ఝాన్సీ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. స్థానిక ఎస్సీ ఏరియాలో రెండు విద్యుత్ పోల్స్ అవసమని గ్రామస్తులు కోరారు. తరువుమూలన లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాల్లో పూడిక చేసి పట్టాలు ఇవ్వాలని పలువురు కోరారు. ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల కారణంగా పైపులైన్ సక్రమంగా లేక కుళాయిలకు నీరు రావడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. వెటర్నరీ ఏడీ వరప్రసాద్, మాజీ సర్పంచ్ చేబోయిన వీర్రాజు, ఈఓపీఆర్డీ ఎ.ఆనంద బాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ పెద్దిరెడ్డి

# దేశ సమైక్య స్ఫూర్తిని అలవర్చుకోవాలి

**కైకలూరు:** దేశ సమైఖ్య స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని తహసీల్దారు బి.మురళీకృష్ణ అన్నారు. అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నా మట్టి– నా దేశం కార్యక్రమంలో మట్టి సేకరణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా కైకలూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. గ్రామాల్లో సేకరించిన మట్టిని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాకు తరలించారు. ఎంపీడీవో ఎస్.ఉమామహేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శరణ్, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి జక్కుల ప్రణీత్‌కుమార్, మండల పరిషత్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మండలంలో సేకరించిన మట్టిని అందిస్తున్న తహసీల్దారు మురళీకృష్ణ

## నేడు నూతన కార్యాలయం ప్రారంభం

**గుడివాడ టౌన్:** స్థానిక బంటుమిల్లి రోడ్‌లో భీమేశ్వరస్వామి దేవస్థానం (పెద్ద శివాలయం) నూతన కార్యాలయ భవనం ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయం ఆధునికీకరణ పనుల్లో భాగంగా రూ.20 లక్షలతో ఈ పరిపాలనా భవనం నిర్మించారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి దేవదాయ శాఖ ఆర్‌జేసీ ఎంవీ సురేష్ బాబు, డెప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు, అసిస్టెంట్ కమిషనర్ కె.శాంతి తదితరులు పాల్గొంటారన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.